## తొమ్మిదేండ్లలో నగరాన్ని ఎంతో అభివృద్ధి చేశాం

### బీఆర్ఎస్ అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి బిగాల



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బిగాల

ఖలీల్‌వాడి, నవంబర్ 24 : నగరాన్ని తొమ్మిదేండ్లలో ఎంతో అభివృద్ధి చేశామని, నగర అభివృద్ధిపై సంతృప్తికరంగా ఉన్నానని అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా అన్నారు. నగరంలోని ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం మీట్ ది ప్రెస్ కార్యక్రమానికి బిగాల హాజరై మాట్లాడారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టామని, తాగునీటికి ఇబ్బందులు లేకుండా చేశామని అన్నారు. ఆధునిక హంగులతో ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని డివిజన్లలో సీసీ రోడ్ల నిర్మాణంతోపాటు ఆర్‌యూబీ, ఐటీ హబ్, వైకుంఠధామాలు, మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం, రోడ్ల విస్తరణ, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు తదితర అభివృద్ధి పనులు చేపట్టామని వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తున్నదన్నారు. తొమ్మిదేండ్లలో నగర రూపురేఖలను మార్చివేసి, సుందరంగా తీర్చిదిద్దామని అన్నారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని ఆర్ఎస్ కన్వెన్షన్‌లో ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. సమావేశానికి బీఆర్ఎస్ అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి బిగాల గణేశ్ గుప్తా హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషిచేస్తున్నదన్నారు. నగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు, సంక్షేమ పథకాల కొనసాగింపు కోసం కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో నగర మేయర్ నీతూకిరణ్, నాయకుడు సిర్ప రాజు, ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ అధ్యక్షుడు పూల్గం మోహన్, వైద్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మొద్దు

- 60 ఏండ్ల పాలనలో కాంగ్రెస్ చేసిందేమిటీ?
- తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాతే 24 గంటల కరెంట్ సరఫరా..
- రోడ్‌షోలో ఎమ్మెల్సీ కవిత





రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, చిత్రంలో అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి బిగాల గణేశ్ గుప్తా

ఖలీల్‌వాడి, నవంబర్ 24 : ఎన్నికల సమయంలో కాంగ్రెస్, బీజేపీ నాయకులు కల్లబొల్లి మాటలు నమ్మొద్దని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రజలకు సూచించారు. జిల్లాకేంద్రంలోని 11వ డివిజన్‌లో ఉన్న 50 క్వార్టర్స్, పూజారి కాలనీ, బహుజన్ కాలనీ, అసద్ బాబానగర్, బాబన్ సాబ్ పహాడ్‌లో బీఆర్ఎస్ అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి బిగాల గణేశ్ గుప్తాతో కలిసి శుక్రవారం రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ 60 ఏండ్ల పాటు పాలన చేసి రాష్ట్రానికి ఏమీ చేయలేదని, ఆడపిల్లల కోసం ఒక్క పథకం గురించి కూడా ఆలోచన చేయలేదని అన్నారు. సీఎం కేసీఆర్ మహిళల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలుచేస్తున్నారని, ఆడబిడ్డ పెండ్లి కోసం కల్యాణలక్ష్మి ద్వారా రూ.1,00,116 అందజేస్తున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఒక మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల ఉండగా.. తెలంగాణ వచ్చిన అనంతరం వాటి సంఖ్యను 22కు పెంచినట్లు తెలిపారు. బీసీలకు కూడా ఒక్కటే మైనార్టీ స్కూల్ ఉండేదని, ప్రస్తుతం 22 మైనార్టీ స్కూళ్లు నడుస్తున్నాయని వివరించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఎక్కడా కర్ఫ్యూ విధించలేదని, రాష్ట్రం ప్రశాంతంగా ఉందన్నారు.

బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేస్తామని, మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం కింద నెలకు రూ.3 వేలు అందజేస్తామని అన్నారు. యువతకు ఉపాధి కల్పించేందుకు నగరంలో ఐటీ హబ్ నిర్మించి 3500 మందికి ఉపాధి కల్పించామని తెలిపారు.

అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా మాట్లాడుతూ.. గత పాలకుల హయాంలో అభివృద్ధికి నోచుకోని నాగారం ప్రాంతాన్ని దత్తత తీసుకొని ఎంతో అభివృద్ధి చేశానన్నారు. నాగారం నుంచి నగరంలోకి బీటీ రోడ్లు నిర్మించామని, ప్రతి వీధిలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. గతంలో నాగారం ప్రజలు నీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. తాగునీటి పైపులైన్ నిర్మాణం చేసి నీటి సమస్యను తీర్చామన్నారు. బాబన్‌సాబ్‌పహాడ్ బ్రిడ్జి శిథిలావస్థకు చేరడంతో అసెంబ్లీలో మాట్లాడి, నిధులు తెచ్చి, నూతన బ్రిడ్జి నిర్మిస్తున్నామని చెప్పారు. నాగారంలో సకల సదుపాయాలతో గురుకుల పాఠశాలలు నిర్మిస్తున్నామని, సీఎం కేసీఆర్ అమలు చేసే సంక్షేమ పథకాల్లో మానవీయ కోణం ఉన్నదని అన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ఉన్న అంశాలను పక్కాగా అమలుచేస్తామన్నారు. తనను మరోసారి ఆశీర్వదించాలని, నగరాన్ని మరింత అభివృద్ధి చేయడంతోపాటు అర్హులకు సంక్షేమ పథకాలను అందజేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మేయర్ దండు నీతూకిరణ్, కార్పొరేటర్ బోడిగం కోమల్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరుతున్న వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా

**నగరంలోని** చంద్రశేఖర్ కాలనీకి చెందిన సుమారు 400 మంది యువకులు అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. టీజేఎస్ నాయకులు, వివిధ రియల్‌ఎస్టేట్ అసోసియేషన్ల సభ్యులు, యువకులు బీఆర్ఎస్‌లో చేరగా.. బిగాల వారికి గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నగరంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

– ఖలీల్‌వాడి, నవంబర్ 24



**నగరంలోని** 49వ డివిజన్‌లో బిగాల గణేశ్ గుప్తాకు మద్దతుగా బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ గ్లోబల్ కో–ఆర్డినేటర్ బిగాల మహేశ్ గుప్తా శుక్రవారం ప్రచారం చేశారు. అంబర్‌పేట్, హతాయిగల్లీ, కసాబ్‌గల్లీలో ఇంటింటికీ తిరిగి నగరం చేపట్టిన అభివృద్ధిపై వివరించారు. కారు గుర్తుకే ఓటు వేసి బిగాలను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

– ఖలీల్‌వాడి, నవంబర్ 24

## రామాలయంలో పవిత్రోత్సవాలు ప్రారంభం



భక్తులకు ప్రవచనాలు చేస్తున్న చినజీయర్ స్వామి

నిజామాబాద్ కల్చరల్, నవంబర్ 24 : జిల్లాకేంద్రంలోని సుభాష్‌నగర్ శ్రీ సీతారామచంద్రస్వామి పవిత్రోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఆలయంలో విగ్రహాలను ప్రతిష్ఠించి 37 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా పవిత్రోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు తెలిపారు. సీతారామ సమేత లక్ష్మణ విగ్రహాలకు పవిత్రజలాలతో అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాలకు ప్రత్యేక అతిథిగా త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామి హాజరై భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. పిల్లల్లో సత్ప్రవర్తన కోసం చిన్నతనం నుంచే మన సంస్కృతీ సంప్రదాయాలను నేర్పించాలన్నారు. ఆలయాల పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షురాలు సరళా మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శోభ, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.


నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

**కమర్షియల్ కొరకు అద్దెకు ఇవ్వబడును**

★ నిజామాబాద్ కంఠేశ్వర్ రోడ్ ధనలక్ష్మి బ్యాంక్ బిల్డింగ్ 1st ఫ్లోర్‌లో 2000 Sft. 2nd ఫ్లోర్‌లో 1000 Sft. కమర్షియల్ కొరకు అద్దెకు ఇవ్వబడును. సెల్: 98483 45050

NTZ-318488

**CHANGE OF NAME**

★ I KOMMULA TIRUPATHI S/o. RAJESHWER, H.No.2-95, Kotarmoor, Armoor, (D) Nizamabad. Changed my Name as KOMMULA THIRUPATHI S/o. RAJESHWAR

NTZ-318682

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.

NT-314461

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
"పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/-
GST వర్తించును
సెల్: 91827 77590



యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)

బాన్స్‌వాడ శాఖ

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ–వేలం అమ్మకం ప్రకటన.**

**శ్రీ మోతుకూరు నాగరాజు (రుణగ్రహీతలు) మరియు శ్రీ మోత్కూరి అనిల్ కుమార్ (హామీదారు) నుండి సెక్యూర్డ్ క్రెడిటార్** అయిన **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బాన్స్‌వాడ శాఖ**కు బకాయి రూ. **4,66,310** + వడ్డీ+ ఇతర చార్జీలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడిన, **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బాన్స్‌వాడ బ్రాంచ్** సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే లాంఛనప్రాయ స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **''ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా'' మరియు ''అక్కడ ఏమున్నదో అదే''** ప్రాతిపదికన **15.12.2023**న విక్రయించబడుతుందని ముఖ్యంగా రుణగ్రహీత/లు మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలము గా తెలియజేయడమైనది. రిజర్వు ధర **రూ. 15,12,000/-** మరియు బయానా: **రూ. 1,51,200/-**

**న్యాయోచిత తనఖాపెట్టిన ఆస్తి:** సబ్–రిజిస్ట్రార్ బాన్స్‌వాడ మరియు జిల్లా రిజిస్ట్రార్ నిజామాబాద్ బాన్స్‌వాడ గ్రామ పంచాయతీ పరిధిలో బాన్స్‌వాడ గ్రామం మరియు మండలం, మెయిన్‌రోడ్ వద్దగల 189 చ.అడుగుల బిల్టప్ ఏరియా, 21 చ.గజాల విస్తీర్ణపు ఖాళీ ప్లాట్‌పై నిర్మించిన నం. 1–3–38 కలిగిన ప్రస్తుత RCC నివాస ముల్గి.

**సేల్ డీడ్ & వాల్యుయేషన్ రిపోర్ట్ ప్రకారం సరిహద్దులు: సేల్ డీడ్ ప్రకారం:** తూర్పు: పల్తా చిరంజీవులు ముల్గి, పడమర: చిదుర గంగయ్య ముల్గి, ఉత్తరం: 18' అ.వెడల్పు GP రోడ్, దక్షిణం: 3' అ.వెడల్పు రోడ్.

**సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన తాకట్టు రుణభారాలు: తెలియవు**

అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్ అనగా **www.unionbankofindia.co.in, http://www.ibapi.in** & సర్వీస్ ప్రొవైడర్స్ వెబ్‌సైట్ అనగా **www.mstcecommerce.com**లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి.

**తేది: 24.11.2023** — **సం/– చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి**
**ప్రదేశం: బాన్స్‌వాడ** — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

**స్టాట్యుటరీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధ 30/15 రోజుల అమ్మకం ప్రకటన**

పైన తెలిపిన తేదీన ఇ–వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.